


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 29-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 68 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పీఎస్ఎల్వీ కౌంట్ డౌన్ ప్రారంభం



సూళ్లూరుపేట: శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో బుధవారం ఉదయం 5.58 గంటలకు పీఎస్ఎల్వీ-సీ43 కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఇది నిరంతరాయంగా 28 గంటల పాటు తరువాయి 2లో..



## తెలుగుజాతి అంతా కలిసుండాలి

- అదే నా ఆకాంక్ష.
- విభజన హామీలు, ప్రత్యేక హోదా నెరవేర్చలేదు
- ఇక పెత్తనం ఎలా చేస్తారు
- ఖమ్మం ప్రజాకూటమి సభలో ఏపీ సీఎం బాబు

ఖమ్మం: విభజన జరిగినా జరగకపోయినా.. తెలుగుజాతి కలిసుండాలనేదే తాను ఆకాంక్షించానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఖమ్మంలో జరిగిన ప్రజాకూటమి సభలో ఆయన మాట్లాడారు. దీనికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహూల్‌గాంధీ కూడా హాజరయ్యారు. సమైక్య రాష్ట్రంలో అందరూ రెండుగా విడిపోయినా .. తెలుగుజాతి ఒక్కటిగా ఉండాలని తాను ఒకే మాటపై ఉన్నానన్నారు. విభజన హామీలు, ప్రత్యేక హోదాను మోదీ నెరవేర్చలేదన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన విశ్వవిద్యాలయాల గురించి మోదీని టీఆర్ఎస్ అడగడం లేదన్నారు. తానేదో పెత్తనం చేస్తానని బూచిగా చూపిస్తున్నారని ఎద్దేవాచేశారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం అండగా ఉంటానన్నారు. తాను ఇక్కడకు వచ్చి పోటీ చేసే పరిస్థితి లేనప్పుడు పెత్తనం ఎలా చేస్తానని చంద్రబాబు ప్రశ్నించారు. కృష్ణానదిలో నీళ్లు రాలేదనీ, గోదావరిలో 2వేల టీఎంసీలకు పైగా నీళ్లు సముద్రంలోకి వెళ్లాయని వాపోయారు. ఆ నీళ్లను ఉపయోగించుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయన్నారు. దేవాదుల, మాదవరెడ్డి ఎత్తిపోతల, బీమా, కల్వకుర్తి నీటి ప్రాజెక్టులకు తానే తరువాయి 2లో..

## హాకీ ప్రపంచకప్‌లో భారత్ బోణి



భువనేశ్వర్: భువనేశ్వర్ వేదికగా జరుగుతున్న హాకీ ప్రపంచకప్‌లో ఘన విజయంతో భారత్ బోణి కొట్టింది.

మ్యాచ్ 10వ నిమిషంలోనే మన్‌దీప్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి భారత్‌ను 1-0తో ఆధిక్యంలో నిలపగా.. తర్వాత రెండు నిమిషాల్లో అక్షదీప్‌సింగ్ ఆధిక్యాన్ని 2-0కి తరువాయి 2లో..

## ప్రజల కలలను వమ్ముచేశారు



కొడంగల్: ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడి ప్రజలు తమకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, నీళ్లు నిధులు, నియామకాలు అన్నీ తమకే అని కలలు కన్నారు. కానీ, ఈ నాలుగున్నరేళ్ల తెరాస ప్రభుత్వం ప్రజలు ఆశించినట్లుగా ఏమీ చేయలేకపోయింది. ప్రజల కలలను కేసీఆర్ వమ్ము చేశారు. అలాంటి ప్రభుత్వం మనకు అవసరమా? అని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో బుధవారం నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ బడ్జెట్ ఇవాళ రూ.2లక్షల కోట్లకు పెరిగింది. ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున ఖర్చు చేసే అవకాశం ఉంది. కానీ, కేసీఆర్ కుటుంబ ఆదాయం మాత్రమే తరువాయి 2లో..



## రిలయన్స్ అరాచకాలను అడ్డుకోండి

- ప్రభుత్వం రిలయన్స్‌కు కొమ్ముకాస్తోంది
- 2014 బాధితులకు ఏవిధమైనా న్యాయం జరగలేదు
- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్

అమలాపురం : పచ్చని కోనసీమ చమురు సంస్థల నిర్వాకం వలన విధ్వంసకరంగా మారిందని జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాపోరాట యాత్రలో బాగంగా కోనసీమ విచ్చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం కోనసీమను చూపించే తెలంగాణా ప్రజలు తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నారని చెప్పడం అతిశయోక్తి కాదన్నారు. తరువాయి 2లో..

## జగన్ అనే నేను.. హామీ ఇస్తున్నాను

శ్రీకాకుళం జిల్లా ఆప్యాయతానురాగాలకు పెట్టిందిపేరు

నాన్నగారు చేసిన మేలు మరువలేమని ప్రజలు అంటున్నారు

చంద్రబాబు తిత్లీ బాధితులకు ఇచ్చిందెంత?

పాలకొండ బహిరంగ సభలో ఉర్రూతలూగించిన జగన్ ప్రసంగం

*జగన్ అనే నేను.. అధికారంలోకి వస్తే.. ప్రతీ రూపాయి పేదవాడి సంక్షేమం కోసమే ఖర్చు చేస్తా. ఇది మీకిస్తున్న హామీ. ఈ మాటలు రాజన్న బిడ్డ, జగనన్న నోటినుండి వెలువడే సరికి పాలకొండ ప్రాంతమంతా హర్షధ్వానాలతో మారుమోగిపోయింది. ఈ సభలో జగన్ ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఉర్రూతలూగించింది.*

పాలకొండ: శ్రీకాకుళం జిల్లాలో జననేత జగన్‌మోహన్ రెడ్డి నిర్విరామంగా కొనసాగిస్తున్న 302వ రోజు ప్రజా సంకల్పయాత్రలో భాగంగా బుధవారం ఆయన పాలకొండ నియోజకవర్గంలో యాత్రను కొనసాగించారు. అనంతరం పాలకొండలో జరిగిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో తరువాయి 2లో..



## సిక్కుల ఊచకోత కేసు ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ : మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో సిక్కులపై జరిగిన హత్యాకాండ కేసులో ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. 88 మంది దోషులకు సెషన్స్ కోర్టు విధించిన జైలు శిక్షలను హైకోర్టు బుధవారం సమర్థించింది.

సిక్కులపై ఊచకోత కేసులో 1984 నవంబరు 2న 107 మంది అరెస్టయ్యారు. వీరిలో 88 మంది దోషులని సెషన్స్ కోర్టు 1996 ఆగస్టు 27న తీర్పు ఇచ్చింది. దీంతో దోషులు ఈ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. వీరి వాదనను హైకోర్టు తోసిపుచ్చింది.

1984 అక్టోబరు 31న అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ హత్యకు గురయ్యారు.

## ఏపీ డీఎస్సీ 2 వారాలు వాయిదా

- అభ్యర్థుల వినతి మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి
- కొత్త షెడ్యూల్ ప్రకటించే అవకాశం
- మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటన



అమరావతి: డీఎస్సీ పరీక్షలను రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. డీఎస్సీ ప్రకటనకు పరీక్షకు మధ్య సమయం తక్కువగా ఉన్నందున చదువుకునేం దుకు సమయం కావాలం టూ.. అభ్యర్థుల నుంచి వచ్చిన వినతుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంగళవారం రాత్రి తెలిపారు. అభ్యర్థుల వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు డిసెంబరు ఆరో తేదీ నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. కొత్త పరీక్షల షెడ్యూల్‌ను తరువాయి 2లో..

## పట్టపురాణికి విరాళంగా పట్టుచీరలు, కాసులహారం

**అమ్మవారి సేవలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం**
**సి.యమ్.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ వితరణ**



తిరుచానూరు: తిరుచానూరులో శ్రీవారి పట్టపురాణి అలివేలు మంగమ్మకు స్వర్ణపు కాసులహారం, పట్టుచీరలను సి.యమ్.ఆర్. అధినేత మావూరి వెంకట రమణ బుధవారం ఉదయం విరాళంగా అందజేశారు. ఈ కానుకను ఆలయ సూపరింటెండెంట్ మల్లీశ్వరి వద్ద అందించి తగు రశీదు పత్రం పొందారు. అనంతరం సి.యమ్.ఆర్. అధినేత మావూరి వెంకట రమణ దంపతులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మల్లీశ్వరి మాట్లాడుతూ.. సి.యమ్.ఆర్. అధినేత ఒక తరువాయి 2లో..





పెందుర్తి 71వ వార్డు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి బుధవారం ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన ప్రభుత్వ వికలాంగుల వసతి గృహంలో దివ్యాంగుల సహాయ పరికరాలను వారి శారీరక పరిస్థితిని చూసి ఎవరికి ఎటువంటి పరికరాలు అవసరమో వాటిని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎంపిపి రెడ్డి వరలక్ష్మి , రెడ్డి నారాయణ రావు , మరియు తదితరులు పాల్గొన్నారు. పెందుర్తి మండలం సబ్బవరం కె కోటపాడు మండలానికి సంబంధించిన అందరికీ ఇక్కడ శిబిరం జరుగు స్థలం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే రిజిస్ట్రేషన్ అవుతుంది దివ్యాంగుల కొరకు కృత్రిమ అవయవాల తయారీ ఏర్పాటు చేసినవారు ఇండియన్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు అందజేయనున్నారు.

# మనదేశంలో తొలి సామాజికతత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే



అరకు వేలి : మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ లో అరకు నియోజకవర్గ వైయస్సార్ సీపీ సమన్వయకర్త చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో లో శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే 128 వ వర్ధంతి సందర్భంగా అయినా చిత్రప టానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు..ఈ కార్యక్రమంలో

చెట్టి పాల్గుణ మాట్లాడుతూ శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే మనదేశంలో తొలి సామాజికతత్వ వేత్త, స్రీ అణిచివేత మరియు వాళ్ల హక్కులకోసం పోరాడి, మూఢనమ్మకాలు, కులవ్యవస్థ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలు దారుణాలు పట్ల పోరాడిన సత్యశోధకుడు మొదటి వ్యక్తి . గొప్ప వాళ్ళు పుట్టిన నేల మన భారతదేశం, వాళ్లని ఆదర్శంగా తీసుకొని మనమందరం కూడా కలిసికట్టుగా ఉండి రాబోయే తరాలకు మంచి పరిస్థితులు ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపాధ్యాయ సంఘం అధక్షులు రేగం మత్యలింగం, మండల్ అధక్షులు ఎ. గాసి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, అరకు పేర్లమెంట్ ఎస్.టీ సెల్ ప్రధాన కార్యదర్శి డ్యూరియా ఆనంద్,కన్వీనర్ ప్రసాద్,రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ దిలీప్ పాల్గున్నారు.

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో

# విద్యార్థులకు పండ్లు పంపిణీ



అక్కయ్యపాలెం : విశాఖ నగరంలోని అక్కయ్య పాలెం ఎం.జి.జీ.ఓ.ఎస్.కొలనీ లోని మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం అడిగితెలుసుకున్నారు,గుడ్లు నాణ్యత,సైజులగురించి అలాగే అన్నం, సాంబార్, కూరల రుచి, శు చి, శుభ్రత ల గురించి అడిగారు, నాణ్యతా ప్రమాణాలు భోజనంలో లోపించినట్లు విద్యార్థులు ఫిర్యాదులు చెప్తే ఈ విషయం, రాష్ట్ర,జాతీయ బాలల హక్కుల కమీషన్లతో పాటు ఫుడ్ కమీషన్ మరియు సంబందిత రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాలలకు న్యాయం జరిగే వరకు తాము వెన్నంటి ఉంటామన్నారు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గా ప్రసాద్ బాల్యం నుండే వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై మానసిక తత్వ నిపుణులతో ఒక రోజు వర్క్ షాప్ ను ఏర్పాటు చేసి పిల్లల్లో అవగాహన కల్గించడానికి సహకరించాలని కోరారు, దీనికి స్పందించిన సీతారాం ఈ వర్క్ షాప్ నిర్వహణకు తాను తన వంతు సహకారం అందిస్థానని హామీ ఇచ్చారు.



**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లిమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 6 గంటల నుండి మరికావలస రాజీవ్ గృహకల్ప వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 05 వ వార్డు ప్రెసిడెంట్ పోతిన శ్రీనివాసరావు, ఎం.రాజేశ్వరి (మహిళ ప్రెసిడెంట్), ఎం.జగదేశ్వరవు(రాష్ట్ర ప్రచార కార్యదశి) పి.వి.జి.అప్పారావు(ప్రధాన కార్యదశి) , జె.స్.రెడ్డి (జిల్లా పార్లిమెంట్ సెక్రెటరీ), నాగేశ్వరరావు(బి.సి.సెల్ సెక్రెటరీ), వి.అప్పారావు(స్.సి.సెల్ ప్రెసిడెంట్), ర్.రాజు, రామిరెడ్డి, రుసుకేశ్, శ్యామ్, రవి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# ఉత్తర వైసి.పిలో నియామకాలు

- యువజన విభాగం అధ్యక్షుడిగా నంభాళ్ళ ఈశ్వరరావు - మహిళా అధ్యక్షురాలుగా పద్మా రెడ్డి





సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజికవర్గం యువజన విభాగం అధ్యక్షుడిగా 39 వ వార్డుకి చెందిన నంభాళ్ళ ఈశ్వరరావు, ఉత్తర నియోజికవర్గం మహిళా అధ్యక్షురాలు గా 14 వార్డుకు చెందిన సాడి పద్మా రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు బుధవారం సీతమ్మదార లో గల విశాఖ ఉత్తర నియోజికవర్గ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కె కె రాజు గారిని కలిసి బొకెయ్ అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కె. కె. రాజు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలతో మమేకం అయి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చెస్తూ పార్టీ పటిష్ఠతకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు గరికిని గౌరీ, మధులత , పి.సునీత, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.






# అవినీతిని అరికట్టండి



వన్‌టౌన్ : విశాఖ వన్ టౌన్ దరి ఆంధ్ర ప్రదేశ్ బాప్టిస్ట్ చర్చిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో చర్చి సభ్యుడు పి రాజు డిమాండ్ చేశారు. చర్చికి 2004వ సంవత్సరం నుంచి ప్రస్తుత సంవత్సరం వరకు సుందర్ సింగ్ అనే వ్యక్తి చైర్మన్‌గా ఉంటూ తన పాలకవర్గంతో కలిసి అవినీతికి, అన్యాయాలకు పాల్పడు తున్నారు.. దోచు కుంటు న్నారని ఈ సందర్భంగా తెలిపారు. అవినీతిపై ప్రశ్నిస్తే రౌడీలను పెట్టి మరీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి సంఘ సభ్యులకు తగిన న్యాయం చేసి చర్చిలో అవినీతి అక్రమాలను అరికట్టాలని వారు కోరారు.

ఈ సమావేశంలో చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పీఎస్ఎల్వీ కౌంట్ డౌన్ ప్రారంభం

కొనసాగనుంది. ఇది పూర్తయిన వెంటనే గురువారం ఉదయం 9.58గంటలకు నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ వాహక నౌక మన దేశానికి చెందిన హెచ్‌వైఎస్‌ఐఎస్ ఉపగ్రహంతో పాటు యూఎస్‌కు చెందిన 23, ఆస్ట్రేలియా, కెనడా, కొలంబియా, ఫిన్‌లాండ్, మలేషియా, నెదర్లాండ్స్, స్పెయిన్ దేశాలకు చెందిన ఒక్కో ఉపగ్రహం ఉన్నాయి. మన దేశానికి చెందిన హెచ్‌వైఎస్‌ఐఎస్ ఉపగ్రహం ద్వారా 630 కిలోమీటర్ల నుంచి భూమిపై రంగురంగుల చిత్రాలను చూసే అవకాశముంది. ఈ ఉపగ్రహం వ్యవసాయం, అటవీ ప్రాంతాలు, తీర ప్రాంతాల అంచనా నీరు, మట్టి ఇతర భూగర్భ పరిసరాలకు సంబంధించి సేవలందించనుంది.

## ఏపీ డీఎస్సీ 2 వారాలు వాయిదా

బుధవారం ప్రకటించే అవకాశం ఉంది. డీఎస్సీ అన్ని పోస్టులు కలిపి 7,729 ఉండగా వీటికి 6,08,157మంది దరఖాస్తు చేశారు. వీరికి పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అభ్యర్థుల కోరిక మేరకు దరఖాస్తుకు రెండు రోజుల గడువు పొడిగించిన విషయం తెలిసిందే. డీఎస్సీ వాయిదా కారణంగా పరీక్షా కేంద్రాల ఐచ్ఛికాల సమయం సైతం మారనుంది. పోస్టుల సంఖ్య తక్కువగా ఉందని, పెంచాలనే డిమాండు అభ్యర్థుల నుంచి వస్తోంది. డీఎస్సీ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించాలా? ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలా? అనేదానిపైనా విద్యాశాఖలో చర్చ జరుగుతోంది.

## తెలుగుజాతి అంతా కలిసుండాలి

నాంది పలికానన్నారు. తెలుగుజాతి అభివృద్ధి కోసం తాను సహకరిస్తానన్నారు. ఉమ్మడి సీఎంగా ఉన్నప్పుడు తాను విద్యకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను తానే ఏర్పాటు చేయించాననీ, టీఆర్ఎస్ ఏమీ చేయలేదని విమర్శించారు.

హైదరాబాద్‌ను నేను కట్టలేదు.. సైబరాబాద్‌కు రూపకల్పన చేశా. ఐటీ కంపెనీల ఏర్పాటుకు కృషి చేశా. విభజన జరిగాక తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉంది. ఏపీ అప్పులో ఉంది. ప్రత్యేక హోదా సాధించుకుని ముందుకు పోతా అని చెప్పా.. ఎప్పుడూ తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడలేదు. ఈ రోజు వరకు నేను ఒకే మాట మీద ఉన్నా.. కేసీఆర్ నన్ను ఎందుకు తిడుతున్నారో నాకేం అర్థం కాలేదు. నన్ను దూషించడం న్యాయమా అని అడుగుతున్నా.. నేనేం తప్పు చేశాను..? తెలంగాణ అభివృద్ధికి టీడీపీ అడ్డుపడిందా..? టీడీపీ లేకుంటే కేసీఆర్ ఎక్కడినుంచి వచ్చేవారు. నాకు సభ్యత ఉంది.. నేను కేసీఆర్‌ను విమర్శించను.. మీ ఉత్సాహం చూస్తోంటే నూటికి నూరు శాతం కాదు.. వెయ్యి శాతం మనమే గెలుస్తున్నామనిపిస్తోంది. .. అని చంద్రబాబు తెలిపారు.

## రిలయన్స్ అరాచకాలను అడ్డుకోండి

కేవలం తమ నీళ్ళు తమకు సక్రమంగా ఇవ్వడం లేదని తమ భూములను ఆంధ్రా పాలకులు కబ్జా చేసి తమను బానిసలుగా మారుస్తున్నారని తెలంగాణా ప్రజలు పెద్దఎత్తున ఉద్యమం చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్నారని పేర్కొన్నారు. ఈ అవినీతి కార్యకలాపాల వలన ప్రజల మధ్య అసమానతలు పెరిగి ప్రాంతీయ తత్వానికి నాందిపలుకుతుందని అన్నారు. గుజరాత్ నుండి వచ్చిన వ్యాపారవేత్తలు కోనసీమను దోచుకుంటూ ఇక్కడ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతుంటే పాలకులు నిశ్చేష్ఠులై చూస్తున్నారే తప్ప నిలదీయడం లేదన్నారు. 2014 సంవత్సరంలో సంభవించిన గ్యాస్‌పైపులైను పేలి సంభవించిన పెనువిస్ఫోటనం వలన నగరం గ్రామంలో పలు కుటుంబాల వారు కాలిబూడిదయ్యారని నేటి వరకు వారికి ఎటువంటి సహాయం అందలేదని వాపోయారు. రిలయన్స్, ఓఎన్జీసీ సంస్థలను బాధ్యులను చేయాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం వీరిని ఆదుకోకపోతే జనసేనపార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. రాష్టంలో 700 కిమీల వెంబడి గ్యాస్‌పైపులైన్లు వేసారని వీటి ద్వారా గుజరాత్, ముంబాయి రాష్ట్రాలకు గ్యాస్‌ను తరలిస్తూ ఆంధ్రాకు ఇవ్వాల్సిన గ్యాస్ వాటాను ఇవ్వడం లేదని ఆరోపించారు. స్థానికుల అవసరాలు తీర్చడానికి ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. తమ పార్టీ రిలయన్స్ అంబానీలకు భయపడే పార్టీ కాదని, తమకు వారితో ఎటువంటి వ్యాపార లావాదేవీలు లేవని, అందుకే తాము అంబానీలకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సమావేశంలో నాదెండ్ల మనోహర్, తోట చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## జగన్ అనే నేను.. హామీ ఇస్తున్నాను

అడుగుపెట్టిన తర్వాత ఏ రోజు కూడా ఆప్యాయతకు కొరత లేకుండా కష్టాలు, బాధలు చెబుతూ.. అర్జీలిస్తూ.. మరోవైపు నా భుజాలు తడుతూ తోడుగా ఉన్నామన్నా అంటూ అడుగులో అడుగు వేశారు. పాదయాత్ర 12 జిల్లాలు పూర్తి చేసుకుని.. చివరి జిల్లాగా శ్రీకాకుళంలోకి ప్రవేశించాం. ఈ జిల్లాలోకి ప్రవేశించిన తరువాత ఈ నాలుగున్నరేళ్ల పాలనపై ఇక్కడి ప్రజలు నాతో అన్న మాటలు. కష్టాలు రెట్టింపయ్యాయన్నాఅని బాధపడ్డారు. మరోవైపు నాన్నగారి హయాంలో జరిగిన మేలు ఇంకా గుర్తుకుందన్నా అని చెప్పారు. మా జిల్లాలో మెడికల్ కాలేజీ ఉందంటే ఆ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చలవేనని చెప్పుకొచ్చారు. వెనుకబడిన మా జిల్లాలో ఈ రోజు అంబేడ్కర్ యూనివర్సిటీ ఉందంటే ఆ మహానేత పుణ్యమే అని చెప్పారు. తిత్లీ తుపాను వల్ల రూ.3,435 కోట్లు నష్టం జరిగిందని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. అంత నష్టం వాటిల్లితే.. బాధితులకు ఎంత డబ్బిచ్చారని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోలేదు. తుపాను వచ్చిన పది రోజులకు అధికారులు వచ్చి లెక్కలు వేశారు. అంత భారీ నష్టం జరిగిందన్న చంద్రబాబు రూ. 520 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఆయన చెప్పిన నష్టంలో 15 శాతం కూడా ఇవ్వలేదు. ఇచ్చిన రూ. 520 కోట్లలో కూడా రూ. 210 కోట్లే ఖర్చు చేశారు. కానీ ప్రచారం కోసం తిత్లీ బాధితులను ఆదుకున్నామని విజయవాడలో ప్లెక్సీలు, ఆర్టీసీ బస్సులపై ఫొటోలతో ప్రచారం చేస్తున్నారు. నిజంగా చంద్రబాబు తీరు చూస్తుంటే శవాలపై చిల్లర ఏరుకునే విధంగా ఉంది. ఆ దేవుడి ఆశీస్సులు.. మీ దీవెనలతో మన అందరి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. జగన్ అనే నేను.. ఆ 3,435 కోట్లలో ప్రతిరూపాయి ఇస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు.

## పట్టపురాణికి విరాళంగా పట్టుచీరలు, కాసులహారం

లక్ష తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందలు విలువ చేసే 58 గ్రాముల స్వర్ణపు కాసుల హారం మరియు లక్ష రూపాయలు విలువ చేసే 21 పట్టుచీరలను అమ్మవారికి కానుకగా అదించినట్లు ఆమె తెలియజేశారు. సి.యమ్.ఆర్. అధినేత మావూరి వెంకట రమణ మాట్లాడుతూ.. రానున్న కార్తీక బ్రహ్మోత్సవాలు రీత్యా అమ్మవారికి పట్టువస్త్రాలు, కాసులహారం అందించి అమ్మవారి సేవలో పాల్గొనడం జన్మజన్మల అదృష్టం అని ఆ తల్లి కృపాకటాక్షాలు ఇలాగే కొనసాగాలని, తల్లి దీవెనల కొరకు ఆలయానికి కుటుంబ సమేతంగా వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల కలలను వమ్ముచేశారు

పెరిగింది. ప్రజలకు చేసిందేమీ లేదు. కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టుల పేర్లను మార్చి అంచనాలను పెంచేశారు. రూ.40వేల కోట్లను దోచుకున్నారు. లక్ష ఉద్యోగాలు అని చెప్పి యువతను కేసీఆర్ మోసం చేశారు. ఎన్ని ఉద్యోగాలో వచ్చాయో యువతే చెప్పాలి. ప్రతి ఒక్కరినీ కేసీఆర్ మోసం చేశారు అని రాహుల్ విమర్శించారు.

జైళ్లో పెట్టించినా పోరాటం కొనసాగిస్తా..: రేవంత్

40 ఏళ్ల క్రితం ఇందిరాగాంధీ కోస్గి వచ్చారు. అప్పుడు కాంగ్రెస్ గెలిచింది. ఇప్పుడు ప్రజాకూటమిని గెలిపించడానికి రాహుల్ వచ్చారు. ఈ నాలుగున్నరేళ్లలో కేసీఆర్ నామీద చాలా కేసులు పెట్టారు. జైళ్లో పెట్టించినా ప్రజల అండతో నా పోరాటం కొనసాగిస్తా. ఈ ఎన్నికలు.. కేసీఆర్ కుటుంబానికి, తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్నాయి. యువత బలిదానంతో వచ్చిన తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కేసీఆర్ హయాంలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అని రేవంత్ అన్నారు.

## సిక్కుల ఊచకోత కేసు.. ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు

అనంతరం కొద్ది రోజులపాటు అల్లర్లు జరిగాయి. తూర్పు ఢిల్లీలోని త్రిలోక్‌పురి ప్రాంతంలో కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించడం, ఇళ్ళను తగులబెట్టడం, అల్లర్లకు పాల్పడటం వంటి ఆరోపణలతో 107 మందిని అరెస్టు చేశారు. ఈ దుర్ఘటనల్లో 95 మంది మరణించారు, 100 ఇళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయి.

## హాకీ ప్రపంచకప్‌లో భారత్ బోణీ

చేర్చాడు. దక్షిణాఫ్రికాతో రం రాత్రి జరిగిన మ్యాచ్‌లో ఆరంభం నుంచి అద్వితీయ ప్రదర్శనని కనబర్చిన భారత్ జట్టు 5-0 తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. మ్యాచ్‌లో ముప్పావు శాతం బంతిని తమ నియంత్రణలోనే ఉంచుకున్న భారత్.. పదే పదే దక్షిణాఫ్రికా గోల్‌పోస్టుపై దాడులు చేస్తూ.. ఆ జట్టుని ఉక్కిరిబిక్కిరి చేసింది. దీంతో.. మ్యాచ్ ఆఖరి వరకూ భారత్‌ని అడ్డుకోవడంతోనే సరిపెట్టేసిన ఆ జట్టు కనీసం ఒక గోల్ కూడా కొట్టలేకపోయింది. మ్యాచ్ 10వ నిమిషంలోనే మన్‌దీప్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి భారత్‌ను 1-0తో ఆధిక్యంలో నిలపగా.. తర్వాత రెండు నిమిషాల్లో అక్షదీప్‌సింగ్ ఆధిక్యాన్ని 2-0కి చేర్చాడు. దీంతో.. ఒత్తిడిలో పడిపోయిన దక్షిణాఫ్రికా.. కాసేపు భారత్‌కి గోల్ అవకాశం ఇవ్వకుండా డిఫెన్స్‌పైనే దృష్టి పెట్టింది. కానీ.. 43వ నిమిషంలో సిమ్రాన్‌జీత్ సింగ్ మాయ చేయగా.. 45వ నిమిషంలో లలిత్, 46వ నిమిషంలో మళ్లీ సిమ్రాన్‌జీత్ గోల్స్ వర్షం కురిపించారు. దీంతో.. అక్కడ నుంచి మ్యాచ్ గెలవడంపై ఆశలు వదిలేసిన దక్షిణాఫ్రికా.. భారత్‌ను అడ్డుకోవడంతోనే సరిపెట్టింది.

# నీటి కష్టాలను తీర్చండి

### మద్యం దుకాణాలు వద్దు .. మంచినీటిని ఇప్పించండి

### వైఎస్ఆర్ సీపీ తూర్పు సమన్వయకర్త శ్రీనివాస్ వంశీక్రిష్ణ



ఆరిలోవః ప్రజలకు తగినంత త్రాగుటీనికి అందించడంలో వ్యవస్థలు విఫలమయ్యాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు సమన్వయకర్త శ్రీనివాస్ వంశీక్రిష్ణ అన్నారు.

బుధవారం ఉదయం ఆరిలోవ ప్రాంతంలో ప్రజల నీటి కష్టాలను పాలకులకు తెలిపే విధంగా ఖాళీబిందెలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకటో వార్డు అమెరికన్ ఆసుపత్రి నుంచి రెండో వార్డు జీవీఎంసీ కళ్యాణ మండలం వద్ద వార్డ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వంశీక్రిష్ణ మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరమైన త్రాగునీటిని సైతం సకాలంలో, పూర్తిస్థాయిలో సరఫరా చేయలేక పోవడం బాధాకరమని అన్నారు. మహిళలు ఇంటి అవసరాలకు తగినంత నీరు లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు.

స్థానిక ఎమ్మెల్యే గడచిన దశాబ్ద కాలంగా వీధికో మద్యం దుకాణం ఏర్పాటు చేశారని, ప్రజలకు మాత్రం మంచి నీటిని ఇవ్వలేకపోయారన్నారు. ప్రజల సమస్యలపై ఆయనకు అవగాహన లేదని, వాటిని పరిష్కరించాలనే ఆలోచన ఆయనకు కలగడం లేదని ఆరోపించారు.

ప్రజలను విస్మరించిన స్థానిక శాసన సభ్యునికి రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ప్రజల అవసరాలకు సరిపోయే విధంగా నీటిని సరఫరా చేయడానికి ఉపయుక్తంగా నూతనంగా నీటి ట్యాంకర్‌ను శ్రీనివాస్ వంశీక్రిష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షలు ప్రారంభించిన వర్సిటీ ఉద్యోగులు

ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులు నిరాహార దీక్షలకు సిద్ధమయ్యారు. బుధవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా నిరాహార దీక్షలు ప్రారంభించారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ బధ్రత కల్పించాలని వీరంగా గత కొన్ని రోజులుగా ధర్నాకు దిగుతున్నారు.



బుధవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఏయూజేఏసి అధ్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్ అధ్వర్యంలో ఉద్యోగులంతా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నారని, వీరి సమస్యలను పాలకులు ప్రత్యేక శ్రద్ద చూపి పరిష్కారం చూపాలన్నారు.

జేఏసీ చైర్మన్ ఆచార్య జాలాది రవి మాట్లాడుతూ బోధనేతర సిబ్బందికి ఉద్యోగ కల్పన జరిపే వరకు ఆచార్యులు సైతం ఈ పోరాటానికి బాసటగా నిలుస్తామన్నారు. ఉపాధ్యక్షుడు ఆచార్య డి.వి రామకోటి రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు స్వతంత్ర్య వ్యవస్థలని, వీటిపై ప్రభుత్వ పెత్తనం ఏమిటన్నారు.

తూర్పుశాసన సభ్యుడు వెలగపూడి మద్దతు....

జేఏసీ దేక్ష శిబిరాన్ని స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామక్రిష్ణ బాబు విచ్చేసారు. ఉద్యోగుల పోరాటానికి తన సంఘీభావం తెలిపారు. సమ్మెకు తాను సైతం సిద్దమని, డిసెంబర్ 7 నుంచి తలపెట్టిన సమ్మెకు తాను సంపూర్ణ మద్దతును అందిస్తానని ప్రకటించారు.

కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి కె.అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇ.లక్ష్మణ రావు, వర్కింగ్ సెక్రటరీ సి.హెచ్.ఎన్ సత్యనారాయణ, జాయింగ్ సెక్రటరీ ఎస్.కె ఫరీద్, మొల్లి అప్పలరావు తదితరులు ప్రసంగించారు.

# పూలే వర్ధంతి నిర్వహణ

ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బుధవారం ఉదయం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సభ నిర్వహించారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం పూలే శ్రమించారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, డీన్‌లు, ప్రిన్సిపాల్స్, అధికారులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# డిసెంబర్ 19వ వర్సిటీ స్నాతకోత్సవం



ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం 85,86వ స్నాతకోత్సవాలను డిసెంబర్ 19వ తేదీన నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం ఉదయం నిర్వహించిన వర్సిటీ అకడమిక్ సెనేట్ సమావేశంలో వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ స్నాతకోత్సవాన్ని డిసెంబర్ 19వ తేదీన ఉదయం 11 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. ముందుగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్‌లను సెనేట్ సభ్యులు అభినందించారు. అనంతరం మరణించిన వర్సిటీ విశ్రాంత ఆచార్యులు యు.విప్లవ ప్రసాద్, టి.ఎం రాధాక్రిష్ణన్‌ల మృతికి సంతాపం వ్యక్తం చేసి మౌనం పాటించారు. వర్సిటీ వార్షిక నివేదికను రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు సమర్పించారు.

వర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల నుంచి నూతనంగా సైకాలజీ, జర్నలిజం, ఇంగ్లీష్ లిటరేచర్‌లు ప్రధాన సబ్జెక్టులుగా బిఏ కోర్సును ప్రారంభించాలని సెనేట్‌లో చేసిన ప్రతిపాదలను సభ్యులంతా స్వాగతించారు. విజయ నగరం పీజీ కేంద్రంలో ఈ విద్యా సంవత్సరానికి ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీషు, ఎంఇడి కోర్సుల్లో ప్రవేశాలకు నిలిపివేయాలని సెనేట్ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మశీ విభాగాలలో సిలబస్ మార్పులను సభ్యులు ఆమోదించారు.

వర్సిటీ చేసుకుంటున్న అవగాహన ఒప్పందాలను బలోపేతం చేస్తూ, కార్యరూపం దాల్చే దిశగా ప్రత్యేక వ్యవస్థను తీర్చిదిద్దాలని మాజీ వీసీ ఆచార్య కె.వి రమణ చూసించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ఆస్తులను సర్వే చేసి, విలువైన భూములను పరిరక్షించాలని మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎంబిఏ కోర్సు నిర్వహణ, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎంబిఏ కోర్సులో నాణ్యత, ప్రమాణాల పెంపు తదితర అంశాలపై సభ్యులు పలు సూచనలు చేశారు.

సమావేశంలో మాజీ వీసీలు ఆచార్య ఎల్.వేణు గోపాల రెడ్డి, ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, పాలక మండలి సభ్యులు జి.శశిభూషణ రావు, డాక్టర్ ఎస్.వి ఆదినారాయణ రావు, సెనేట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



ఆంధ్రవిశ్వకళాపరిషత్: మహాత్మాజ్యోతిరావు పూలే 128 వర్ధంతిని వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్సిటీలో జ్యోతీరావుపూలే విగ్రహాగానికి పూలమాలవేసి వర్ధంతి కార్యక్రమాన్ని చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై.యస్.ఆర్.యస్.యు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతీరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, ఆయన 19వ శతాబ్ధంలోని వ్యక్తి, దళితులకు, స్త్రీలకు విద్య నిర్భంధంగా ఇచ్చి తీరాలని వారికోసం పోరాడిన ధీశాలి. అంతేకాక వారి ఉన్నతికోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి. భారతీయ సాంఘిక వ్యవస్థని ప్రక్షాళన చేయాలని సంకల్పించాడు. నవతరానికి ఆయన స్ఫూర్తిగా నిలిచాడు. జ్యోతిరావు పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. విద్యార్ధి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు రాష్ట్ర కార్యదర్శులు అరకు విద్యార్ధి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు టి.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.సురేష్, ఎమ్.కళ్యాణ్, విద్యార్ధి నాయకులు క్రాంతికిరణ్, సాయికృష్ణ, రాధాక్రిష్ణ, విజయక్రిష్ణ, లీలా, బాలాజీ, మల్లిఖార్జునరెడ్డి, వెంకటేష్ మరియు విద్యార్ధులు పాల్గొన్నారు.

### ఉపాధిని సాధించిన విద్యార్థులకు అభినందన

### ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఉపాధి అవకాశాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని బుధవారం ఉదయం అభినందించారు. తన కార్యాలయంలో విద్యార్థులకు నియామక పత్రాలను అందజేసి వారిని అభినందించారు. మేథ్ వర్క్స్ సంస్థలో రూ12 లక్షలు వార్షిక వేతనంలో ఉపాధిని సాధించిన రావూరి శ్రీ సాయి హరి క్రిష్ణ, మాధవ్ అకులను ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా కళాశాల పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఎన్.ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో పరీక్షా కేంద్రాల

### పర్యవేక్షకులకు అవగాహన సదస్సు



విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ఈ డిసెంబర్ 1 నుండి 31 వరకు పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్య0లో పరీక్షా కేంద్రాల పర్యవేక్షకుల అవగాహన సదస్సు 28వ తేదీన బుధవారం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో జరిగింది. ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పరీక్షల నిర్వహణకు సంబంధి0చిన వివిధ ఏర్పాట్లు పరిశీలనతో పాటు ఇతర అంశాల పై చర్చ నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, గాజువాక, భీమవరం పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులు, సమన్వయ కర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అధ్యక్షోపన్యాసము చేసిన ప్రాంతీయ సంచాలకులు మాట్లాడుతూ ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఈ టర్మ్ పరీక్షల కోసం ఆరు పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేసిందని, సుమారు 11 వేల మంది విద్యార్థులు డిసెంబర్ నెలలో జరిగే పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. హాల్ టికెట్లు ఇగ్నో వెబ్ సైట్ లో పెట్టామని, అర్హత ఉన్న విద్యార్థులందరూ వాటిని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు సాఫీగా పరీక్షలు వ్రాయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, విశ్వవిద్యాలయం నియమ నిబంధనల మేరకు పరీక్షలు శాంతి యుతంగా నిర్వహించాలని పర్యవేక్షకులని కోరారు. సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు పరీక్షల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలు, హాల్ టికెట్ల పంపిణి మొదలైన అంశాలను వివరించారు. అంతేకాకుండా పరీక్షా కేంద్రాలలో దివ్యాంగుల కోసం చేయాల్సిన ప్రత్యేక ఏర్పాట్లు, వారికి ఉద్దేశించిన ఇతర ప్రత్యేక నిబంధనలు వివరించారు. ఈ సదస్సులో ఏ. లక్ష్మీపతి రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ ప్రవేశాలపై గీతం అవగాహన సదస్సు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్ లతో పాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి,ఎమ్ఆర్క్ కోర్సులకు వచ్చే ఏడాది నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష పై గీతం అడ్మిషన్ల విభాగం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులకు అడ్మిషన్ల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర ఇంజనీరింగ్ ప్రవేశ వివరాలను తెలియజేశారు.గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్-2019) ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 50 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏప్రియల్ 10వ తేది నుంచి 22వ తేది వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ విధానంలో గత11 సంవత్సరాలుగా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయానిదేనని తెలిపారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన వారం రోజులలో అంటే ఏప్రియల్ 26 వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు గ్యాట్-2019 రాయవలసి ఉంటుందన్నారు. గ్యాట్-2019 ప్రవేశ పరీక్షకు సంభందించిన ధరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని అడ్మిషన్ల విభాగం డైరక్టర్ పేర్కొన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్ లో హాల్ టికెట్‌లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. రెండు గంటల కాలవ్యవది గల గ్యాట్ -2019 ప్రవేశ పరీక్షలో మొత్తం 100 ఆబ్జెక్టివ్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు గుర్తించవలసి ఉంటుందని, గణితంలో 40 ప్రశ్నలు, భౌతిక శాస్త్రంలో 30 ప్రశ్నలు, రసాయనిక శాస్త్రంలో 30 ప్రశ్నలు ఉంటాయని, ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయని అడ్మిషన్ల విభాగం డైరక్టర్ తెలిపారు. ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు తీసి వేయబడుతుందని తెలిపారు.దీనికి సంబంధించిన సిలబస్ కోసం గీతం వెబ్ సైట్‌ను పరిశీలించాల్సిందిగా ఆయన సూచించారు.

**గీతం ప్రవేశ పరీక్షలో** మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,101 నుంచి 500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని అడ్మిషన్ల విభాగం డైరక్టర్ వెల్లడించారు.

**జేఈఈ మెయిన్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో** మొదటి 250 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 251 నుంచి 2500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,2501 నుంచి 6000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని అడ్మిషన్ల విభాగం డైరక్టర్ వెల్లడించారు.

**ఎపి ఎంసెట్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశ పరీక్షలలో** మొదటి 50 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 51 నుంచి 500 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని,501 నుంచి 2000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని అడ్మిషన్ల విభాగం డైరక్టర్ వెల్లడించారు.







**మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ కప్పు 2018 ఆదివారం అనగా ది 23-12-2018 న జరగనున్న ఆంధ్ర క్లాసిక్ కప్ బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ని ఆవిష్కరించిన వైసీపీ నేత మరియు జాతీయ మానవ హక్కుల జాతీయ ప్రధాన కార్యదర్శి BS క్రిష్ణ (alfa క్రిష్ణ) మరియు మంత్ర జిమ్ మరియు ఉత్తరాంధ్ర హ్యూమన్ రైట్ కౌన్సిల్ అధ్యక్షుడు కూన సతీష్ కుమార్ మరియు జిల్లా అధ్యక్షుడు లవ కుమార్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.**

# ఆసియాలో 48 శాతం మేర పెరిగిన భారత వాణిజ్యం

### జిఎస్ఐబి సదస్సులో డిజిఎఫ్‌టి డిప్యూటి డైరక్టర్ జనరల్




సాగర్‌నగర్ : విదేశీ వాణిజ్యం పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రాయితీలు, ప్రోత్సహకాలు అందించడంతో భారత దేశ ఎగుమతులు ఆసియా ప్రాంతంలో 48.96 శాతం మేరకు వృద్ధి సాధించాయని, అమెరికా ప్రాంతంలో 20.83 శాతం ఎగుమతులు నమోదు చేశామని భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ విదేశీ వాణిజ్య విభాగం డిప్యూటీ డైరక్టర్ జనరల్ అలోక్ ద్వివేది పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) లో బుధవారం తేది: 28-11-2018న జరిగిన విదేశీ వాణిజ్యంపై అవగాహనా సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. విదేశీ వాణిజ్యంలో చక్కటి ప్రాతినిధ్యం వహిస్తున్న వారికి స్టార్ ఎగుమతి దారులుగా గుర్తిస్తామని అలాంటి స్టార్ ఎక్స్‌పోర్టర్‌ల ద్వారా రెండు వేల మిలియన్‌ల అమెరికన్ డాలర్ల మేరకు ఈ ఏడాది ఇప్పటి వరకు టర్నోవర్ సాధించామని ఆయన తెలిపారు. దేశీయంగా నిర్వహించే వ్యాపారంలో ఎన్ని ఇబ్బందులు ఎదురవుతాయో విదేశీ వాణిజ్యంలోను అన్ని రకాల రిస్కులు ఉంటాయని అయితే వాణిజ్య పరిధి పెరిగి లాభాల శాతం వృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇటీవల ప్రారంభించిన చిన్న , మద్య తరహ పరిశ్రమల ఏర్పాటు ప్రోత్సాహకాలను అందుకుని యువత ఔత్సాహిక ప్రారిశ్రమిక వేత్తలుగా మారి విదేశీ వాణిజ్యంలోకి అడుగుపెట్టాలని సూచించారు. విదేశీ వాణిజ్య విభాగం సహయ డైరక్టర్ జనరల్ డాక్టర్ బి.పున్నం కుమార్ మాట్లాడుతూ ఔత్సహిక ఎగుమతి దారుల కోసం భారత ప్రభుత్వం 'నిర్యత్ బంధు ' పధకాన్ని పవేశ పెట్టిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి అధికంగా మత్స్యసంపద ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందన్నారు. విదేశీ వాణిజ్యం ప్రారంభించే వారు అనుసరించాల్సిన విధి, విధానాలను, ప్రభుత్వ నిబంధనలను వివరించారు.జిఎస్ఐబి జాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్ మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్యంలో వస్తున్న మార్పుల కారణంగా 2017 సంవత్సరం ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిశ్రమ ఫలితాలు సాధిస్తోందన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థ ఎక్స్‌పోర్టు క్రెడిట్ గ్యారంటీ కార్పోరేషన్ (ఇసిజిసి) విశాఖ శాఖ మేనేజర్ జె.సుధాకర్ తమ శాఖ ద్వారా ఏటా 10 శాతం వాణిజ్య వృద్ధి నమోదవుతోందన్నారు. ఎలైట్ లాగిస్టిక్స్ ప్రతినిధి రవిశంకర్, జిఎస్ఐబి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శ్రీలత పాల్గొని ప్రసంగించారు.

# విజయభాను

## సంపాదకీయం

## హడావిడిగా మ్యానిఫెస్టోలు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, టీడీపీ కూడా హడావుడిగా మ్యానిఫెస్టోలను విడుదల చేశాయి. ఈ రెండు పార్టీలు విడిగా సొంత మ్యానిఫెస్టోలను రూపొందించుకోవడంతో పాటు, ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను కూడా విడుదల చేశాయి. అయితే ఈ ఎన్నికలు జరుగుతున్న సందర్భం గమనార్హమైనది. పరాయి పాలన నుంచి విముక్తి చెందిన తెలంగాణ సమాజం నాలుగున్నరేండ్లుగా స్వీయ అభివృద్ధి పథాన్ని నిర్దేశించుకొని పయనిస్తున్నది. తెలంగాణ ఏర్పడినప్పటికీ ఇంకా అనేక సంకెళ్ళ ఉన్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా ప్రారంభదశలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని పాలించే నాయకులకు తెలంగాణ రాష్ట్రం నిలదొక్కుకోవడం, సామాజిక-ఆర్థికాభివృద్ధిపై స్పష్టత ఉండాలె. నాయకులకు ఈ స్పష్ట త ఉన్నదనే అభిప్రాయం ప్రజలకు కలిగించాలె. కానీ కాంగ్రెస్, టీడీపీ నాయకుల మాటలు కానీ, మ్యానిఫెస్టోలు కానీ ప్రజలకు ఆ నమ్మకాన్ని కలిగించడంలో విఫలమయ్యాయి. ఆసరా పింఛన్లతో సహా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో ఇప్పటికే అమలవుతున్నాయి. వాటి కొనసాగింపు, పెంపు విషయంలో టీఆర్ఎస్ ఇచ్చే హామీలను ధ్రువపరుచడమే తప్ప, కాంగ్రెస్, టీడీపీ కొత్తగా చెప్పేదేమీ లేదు. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ రూపొందించిన ఎన్నికల ప్రణాళిక ఆ పార్టీ విజన్‌ను ఆవిష్కరించడమే కాకుండా, ఆ తర్వాత బడ్జెట్‌లకు మార్గదర్శకంగా ఉన్నది. ఇప్పటికీ టీఆర్ఎస్ అదే దార్శనికతతో ముందుకు సాగుతున్నది. మరి కాంగ్రెస్, టీడీపీ నాయకులకు ఉన్న విజన్ ఏమిటనేది ఆయా మానిఫెస్టోల్లో కనిపించడం లేదు. తెలంగాణ సమస్యల పట్ల తమకు స్పష్టత ఉన్నదని, పరిష్కారాలు సాధించగలమని ప్రజలను నమ్మించేంత స్థాయిలో కూటమి మానిఫెస్టో లేదు. ఏదో మొక్కుబడిగా నాలుగు హామీలతో మానిఫెస్టోలను నింపితే జనం సంతృప్తి చెందే పరిస్థితి లేదు. కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఎదుర్కొంటు న్న ప్రధాన సమస్య విశ్వసనీయతకు సంబంధించినది. ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు ఆరు దశాబ్దాల పాటు ఈ రెండు పార్టీలు పాలించా యి. వీరి పాలనాకాలంలోనే తెలంగాణ తీవ్రం గా నష్టపోయింది. ప్రజలు ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ఉద్యమకాలంలో ఈ రెండు పార్టీల నాయకుల వ్యవహార సరళి ఏమంత గొప్పగా లేదు. నాలుగున్నరేండ్ల కాలంలో ఈ రెండు పార్టీలు ప్రతిపక్షంగా ఉన్నాయి. ఈ కాలంలోనూ ఈ రెండు పార్టీల నాయకుల వ్యవహారసరళి ప్రజలకు ఆగ్రహం కలిగించేదిగా ఉన్నది. ఇప్పుడు వీరు చేయాల్సింది తమ గత ప్రవర్తనకు సంజాయిషీ ఇవ్వడం. నాలుగున్నరేండ్ల కాలంలో వ్యవహరించిన తీరుకు పశ్చాత్తాపం ప్రకటించడం. ఇకముందు బుద్ధిగా వ్యవహరిస్తామనే నమ్మకాన్ని కలిగించడం. కానీ ఈ ధోరణి మ్యానిఫెస్టోలలో కానీ, నాయకుల ప్రసంగాలలో కానీ కనిపించడం లేదు. తామేదో తెలంగాణ కోసం పాటుపడినట్టు టీడీపీ చెప్పుకోవడం, దీన్ని ప్రజలు నమ్ముతారనుకోవడం ఆశ్చర్యకరం. కాంగ్రెస్, టీడీపీ నాలుగున్నరేండ్లుగా కోర్టు కేసులు, గొడవల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధాలు కల్పించాయనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నది. అభివృద్ధి కార్యక్రమాలకు హాని తలబెట్టబోమనే నమ్మకాన్ని ఈ కూటమి ఇప్ప టివరకు కలిగించలేదు. తెలంగాణ అభివృద్ధి పట్ల వీరికి చిత్తశుద్ధి ఉన్నదా అనే అనుమానాలున్నంత వరకు వీరు ప్రజల మద్దతు పొందలేరు. నాలుగేండ్లలో టీఆర్ఎస్ ప్రభు త్వం వేగంగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టగలిగినప్పుడు, ఆరు దశాబ్దాల కాలంలో ఈ పార్టీలు ఎందుకు పూర్తి చేయలేకపోయాయనే ప్రశ్న ఎదురవుతున్నది. తాము ఇంతకాలం తెలంగాణలో కోటి ఎకరాలకు నీరు ఎందుకివ్వలేకపోయామో సంజాయిషీ ఇచ్చి ప్రజలను మెప్పించలేనప్పుడు, మళ్లా అధికారంలోకి వస్తే ఇస్తామంటే నమ్మడం కష్టం. కేసీఆర్ రూపొందించిన సమగ్ర నీటి పారుదల వ్యూహాన్ని తిరస్కరించినప్పుడు, ప్రత్యామ్నాయం చూపగల స్థాయి వీరికి ఉన్నదనే నమ్మకాన్ని కూటమి నాయకులు తమ మాటల ద్వారా, మ్యానిఫెస్టోల ద్వారా ప్రజలకు కలిగించలేకపోతున్నారు. కాంగ్రెస్ నాయకులు టీడీపీతో పొత్తు విషయమై ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారు. తెలంగాణ ఏర్పడకముందు నుంచి టీడీపీ ఇక్కడి ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. ఆంధ్రా పాలకవర్గం విభజన చట్టంలో అనేక కొర్రీలు పెట్టించింది. ఏ రాష్ట్ర విభజన చట్టంలోనూ ఇన్ని కొర్రీలు లేవు. హైదరాబాద్‌ను పదేండ్ల పాటు వాడుకునే ఏర్పాటు కృష్ణా గోదావరి బోర్డులు పెద్ద తలనొప్పి. అనేక సంస్థల విభజన సమస్యగా మారింది. హైకోర్టు విభజనకు కూడా చంద్రబాబు అడ్డుతగులుతున్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రలు పన్నాడు.

## దక్షిణం 25వ వార్డులో

# రావాలి జగన్.. కావాలి జగన్..



విశాఖ సిటీ : గ్రేటర్ విశాఖ 25వ వార్డులో వార్డు వైసీపీ అధ్యక్షుడు సూరాడ తాతారావు ఆధ్వర్యంలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమం, గడప గడపకూ నవరత్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త పైడి వెంకట రమణమూర్తి హాజరై ఇంటింటికీ వెళ్లి జగనన్న అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమం కొరకు నవరత్నాల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సబీరా బేగం, మసేను, తిత్తి కృష్ణ, చేపల అప్పలరాజు, ఎస్. రాజారావు, చింతపల్లి సూరి, ముజీబ్ ఖాన్, వెంకట్, మణి, మాధురి, మత్స్యరాణి, ఎన్. ఆదినారాయణ, సిహెచ్. అప్పారావు, శ్రీహరి రెడ్డి, జి. భాను, రమేష్, డి. మహేష్, వివిధ వార్డుల అధ్యక్షుడు రంధి గోపి, పోతుస్వామి మరియు అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కిసాన్ మేళాకు అనూహ్య స్పందన



అనకాపల్లి : స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో బుధవారం కిసాన్ మేళా ఘనంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి రైతులు కిసాన్ మేళాలో పాల్గొన్నారు. మేళాలో ప్రదర్శించిన యంత్రాలను తిల కించారు. ముందుగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, కశింకోట ఎంపిపితోపాటు, అధికారులు, శాస్త్రవేత్తలు, పాల్గొన్నారు. పలువురు రైతులను సత్కరించారు. వివిధ రంగాలలో రానించిన వారిని అవార్డులందచేసి సత్కరించారు. ఈసంధర్బంగా పార్ల మెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశోధనా కేంద్రం రైతులు శాస్త్రవేత్తల పరిశోధనలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే అనేక కొత్త కొత్త వంగడాలను రైతులకు అందించిన ఘనత శాస్త్రవేత్తలకు దక్కుతుందన్నారు. ప్రభుత్వం కూడా, అనేక సదుపాయాలను కల్పిస్తూ రైతాంగాన్ని ప్రోత్సహించడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. వివిధ రకాల యంత్రాలను తయారు చేస్తూ వ్యవసాయాన్ని రైతులకు సులభతరం చేయడమే ధ్యేయంఘా ప్రభుత్వం పని చేస్తుంధన్నారు. ముందు ముందు మరిన్ని పరిశోధనలు అందించాలని ఈసందర్బంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రైతులు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రముఖ పాత్రికేయులు పెంటకోట సీతారాం అందించిన సేవలను గుర్తించి రాఘవేంద్ర జర్నలిస్టు అవార్డుతో సత్కరించి పలువురు అభినందించారు.

## ఏపీఈపీడీసీఎల్‌ను సందర్శించిన 13 దేశాల ప్రతినిధుల బృందం



విశాఖపట్నం : దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ సంస్థగా ఘనత సాధించిన ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారులకు విశిష్ట సేవలం దించేందుకు అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను అధ్యయనం చేసేందుకు 13 దేశాలకు చెందిన 26 మంది ప్రతినిధుల బృందం బుధవారం ఏపీఈపీడీసీఎల్‌కు విచ్చేశారు. ఆర్ఇసి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పవర్ మేనేజ్‌మెంట్ & ట్రైనింగ్ హైదరాబాద్ వారి నేతృత్వంలో విద్యుత్ సంస్థల ప్రతినిధుల బృందం అధ్యయనంలో భాగంగా ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంను సందర్శిం చారు. ఈ ప్రతినిధుల బృందానికి ఏపీఈపీ డీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టరు హెచ్.వై.దొర స్వాగతం పలికారు. ప్రధానంగా ఆర్గనైజేషన్ నమూనా, విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను తగ్గించేం దుకు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ బొడ్డు శేషుకుమార్, సిజిఎంలు పివివి.సత్య నారాయణ, జి.శ్రీనివాసరెడ్డి మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## భూములు ఇచ్చేందుకు ముదపాక రైతుల అంగీకారం

విశాఖపట్నం : ల్యాండ్ పూలింగ్‌కు తమ భూములను ఇచ్చేందుకు ముదపాక రైతులు అంగీకారాన్ని తెలియ జేస్తూ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. పెందుర్తి మండలం ముదపాక పంచాయితీ రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తాము ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చేందుకు ఏకగ్రీవంగా ఒప్పు కుంటున్నామని ఆ విజ్ఞాపనలో స్పష్టం చేశారు. వారు సాగుచేసుకుంటున్న సుమారు 600 ఎకరాల భూమిని ప్రభుత్వం వారు తీసుకుని దాని ద్వారా వచ్చే ప్రతిఫలాన్ని తమకు ఇప్పించవలసిందిగా కోరారు.

## అధికారుల తప్పునకు రైతును బలిచేస్తారా..?

### తహశీల్దార్‌పై వైసిపి, సిపిఐ నేతల ఫైర్



**ఆందోళన చేస్తున్న బాధితుడు, సిపిఐ నేతలు**

కొయ్యూరు : రెవెన్యూ అధికారులు చేసిన నిర్లక్ష్యానికి తప్పుడు రైతులను బలి చేయడం ఎంత వరకు సమంజసమని వైసిపి నేత వారా నూకరాజు, సిపిఐ నేతలు గోకిరి చిన్నారావు, గండేపల్లి నూకరాజు ప్రశ్నించారు. బుధవారం నేతలు తహశీల్దార్ కార్యాలయంలో ఓ బాధిత రైతుతో కొంత సేపు ఆందోళన చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మర్రిపాలెం గ్రామానికి చెందిన ఆరిమెల గర్నికలు అనే రైతుకు గ్రామంలో నాలుగు సర్వే నెంబర్లలో మొత్తం ఎ.6.23 సెంటిమీటర్ల విస్తీర్ణం గల సాగు భూమి ఉండగా ఇందులో కేవలం రెండు సర్వే నెంబర్లలోని భూమినే కంప్యూటకరించిన రెవెన్యూ అధికారులు మిగతా రెండు సర్వే నెంబర్లలోని సాగు భూమిని కంప్యూటరీకరించలేదన్నారు. దీనితో ఏళ్ల తరబడి సాగులో ఉన్న రైతు గర్నికలు తన భూమిని ఆన్‌లైన్ చేయాలని పలుమార్లు స్థానిక విఆర్ఒను కలిసినా స్పందించలేదన్నారు. ఇప్పుడు తాజాగా రైతుకు చెందిన భూమిలో వేస్‌మేనేజ్‌మెంట్ షెడ్‌ను పోలీసుల సాయంతో తహశీల్దార్ నైటింగేల్ నిర్మించతలపెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. దీనిపై వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి షెడ్ నిర్మాణాన్ని నిలుపుదల చేసి రైతుకు చెందిన భూమిని ఆన్‌లైన్ చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఆయిల్ సాగులో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులకు అవగాహన ఉండాలి



**శిక్షణలో మాట్లాడుతున్న డిజిఎం**

గొలుగొండ : పామ్ ఆయిల్ సాగులో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులు అవగాహన చేసుకోవాలని రుచి సోయా ఆయిల్ పామ్ ప్యాక్టరీ డిజిఎం పట్టాభిరామిరెడ్డి రైతులకు సూచించారు. మండలంలో బుధవారం కొత్తమల్లంపేట గ్రామంలో ఆయిల్‌పామ్ సాగులో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ టన్నుకు రూ.8వేలు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం టన్నుకు అదనంగా మరో రూ.450 అందించేందుకు సిద్ధమౌతుందన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటల సాగుకు హెక్టారుకు ఐదు వేల రూపాయలు ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తుందన్నారు. ఈ ఏడాది నుండి పామాయిల్ అంతర పంటగా చెరకు సాగుకు హెక్టార్లకు ఐదువేల రూపాయలు అందిస్తుందన్నారు. ఉద్యానవనశాఖ అందించే సలహాలు, సూచనలు, రైతులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ కంపెనీ మేనేజర్ చంద్రశేఖర్, మండల ఉద్యానవన శాఖాధికారి బిందు, రైతు పోలిరెడ్డి రాజుబాబు, చిటికెల సాంబమూర్తి, అదపురెడ్డి ప్రభాకర్, బండారు నూకరాజు, చిట్టిబాబు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యసమితి ఆధ్వర్యంలో విద్యార్థులచే బీచ్ క్లీనింగ్

భీమునిపట్నం : గ్రామ స్వరాజ్యసమితి ఆధ్వర్యంలో సముద్ర కాలుష్యం వాతావరణంలో సంభవిస్తున్న మార్పు లపై మత్స్యకారులు, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే బీచ్ క్లీనింగ్ చేయించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గంటానూకరాజు ఈకార్యక్రమంను ప్రారంభించి దీనికి సంభందించిన పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల ఫ్యాక్టరీలు కలుషిత నీరును డైరెక్ట్ గా సముద్రంలోకి వదలడం వలన, ఈ కాలుష్యానికి తట్టుకోలేక మత్స్యసంపద నాశనం అవుతున్నాయని. అదేవిధంగా పాలిథిన్ ఎక్కువగా వాడటం వలన వాతావరణం కాలుష్యానికి గురవుతున్నాదని. సముద్ర కాలుష్యాన్ని అరికట్టేందుకు ఉపయోగపడే ఆలివ్ రిడ్లే తాబేళ్లు కూడా సముద్ర కాలుష్యానికి గురవుతున్నాయని అన్నారు. వాతావరణ కాలుష్యం మరియు సముద్ర కాలుష్యంపై మత్స్యకారులు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం తద్వారా దీనిని అరికట్టడగురించి ఇక్కడ పనిచేస్తున్న గ్రామ స్వరాజ్య సమితి అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు.. ప్లాస్టిక్ వాడకం వలన కూడా కాలుష్యం అవుతోందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కాసరపు నాగరాజు జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా చిన్న కథలు



**'అమృతస్య పుత్రః'**

మృదుమధురమైన అతని పిలుపుతో పులకరించి పోయినాడు ఆ వ్యక్తి. అతడు కన్నులు తెరిచి "స్వామీ! నేను మీ గృహములో అడుగు పెట్టుటకు అర్హత లేని జీవిని. నేను ఛండాలుడను. లోపలికి వచ్చి మీ గృహమును అపవిత్రము చేయలేను" అని సిగ్గుతో, భయముతో బదులు చెప్పాడు.

చైతన్యుడు అతని సమీపమునకు వెళ్లి "నాయనా! నిన్ను నీవు కించపరచుకునే మాటలు ఎందుకు పలుకుతావు? ఎవరు ఉత్తములు? ఎవరు నీచులు ఈ ప్రపంచంలో! అందరూ అమృతపుత్రులే. ఒకే దివ్య చైతన్యం అందరిలోనూ ప్రకాశిస్తూ వుంది. రా! లోపలికి రా! " అని ఆహ్వానించాడు చైతన్యుడు. ఆ వ్యక్తి సంకోచిస్తూ లోపలికి అడుగుపెట్టాడు. చైతన్యుడు, ""నాయనా! నీవెందుకు అట్లు భయపడుతున్నావు? అభయం, (నిర్భయత్వం) స్వేచ్ఛ నీ జన్మ హక్కు. అందరిలోనూ ప్రకాశిస్తున్న ఆ నిత్యసత్యమైన ఆత్మను గుర్తించి వర్తించు" అని పలికి అతనికి సమీపముగా కూర్చున్నాడు. ఆ వ్యక్తి "స్వామీ! అపచారము. మీరు నన్ను స్పృశించవద్దు. మీరు నన్ను స్పృశించిన సాంఘిక కట్టుబాటు ప్రకారము ఇద్దరము పాపము చేసిన వారమవుతాము. వర్ణాశ్రమ ధర్మమును ఉల్లం ఘించినట్టు అవుతుంది. మిమ్ములను నేను నా గురువుగా భావిస్తున్నాను.

నా గురువునకు ఎట్టి కష్టము కలిగించుటకు ఇష్టపడను. పూర్వ జన్మ పాప ఫలితముగా యీ జన్మలో ఛండాలునిగా జన్మించాను. ఇప్పుడు మరింత పాప కర్మములు చేయలేను" అన్నాడు. చైతన్య మహాప్రభు "ఎంతటి మూర్ఖుడవు. ఎంత అజ్ఞానివి. నీవు అంట రానివాడివా? ఏ విధంగా? నీలో నాలో ప్రకాశించే దివ్య చైతన్యం ...సశేషం



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శ్రీకాకుళం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మహాత్ముని సేవలను కొనియాడారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే వర్థంతి



యానాం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావు పూలే వర్థంతి వేడుకలు యానాంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నేతాజీ సుబాస్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ జి. గౌరి సరీజ, విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో సమాచార శాఖ అధికారి కాళ్ళ సత్యనారాయణ, ఐటిఐ అధ్యాపకులు లంకా చంద్రరావు, పలువురు నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతీరావ్ పూలే 128వ వర్దంతి వేడుకలు




అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న జ్యోతీరావ్ పూలే 128వ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతీరావ్ పూలే విగ్రహనికి శెట్టిబత్తుల.కుమార్ రాజా, సరమర్ల. మధుబాబు, రాజాల.చిట్టిబాబు, విగ్రహ దాత ధారా. వెంకట రమణ, రవి మాష్టారు, ఈర్లు.శ్రీను పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి మరువలేనిదన్నారు. దళిత,బహుజన ఉద్యమ నిర్మాణానికి పునాదులు వేసారన్నారు. ఆయన తాత్విక చింతనను, తరతరాలుగా అణచివేయబడ్డ వర్గాల అభ్యున్నతి కోసం, స్త్రీ విద్య కోసం. మహిళల కార్మికుల, కర్షక, మానవ హక్కుల కోసం ఆయన సాగించిన కృషి గొప్పదన్నారు. ఆలాగే ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువత పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలి వెల .సతీష్, మడ్డు.వీరబాబు, ఆశిన.శ్రీను, గుల్లా. దాసు, రాయి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు: ఎంఎల్‌సి కోలగట్ల



విజయనగరం: అంటరాని కులాలుగా నెట్టి వేయబడ్డ వారికోసం, బాలికల కోసం ప్రథమంగా పాఠశాలలు ప్రారంభించిన ఘనత జ్యోతిరావు పూలేదని ఎం.ఎల్.సి, మరియు వై.యస్సాఆర్ పార్టీ ఉత్తరాధ్ర కన్వీనర్ కోలగట్ల వీరబధ్రస్వామి అన్నారు. మహాత్మపూలే 128వ వర్ధంతి సందర్భంగా తన నివాసంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కులవివక్షతకు వ్యతిరేకంగా దేశంలో బడుగువర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడని అన్నారు. వితంతు, పునర్వివాహాలను ప్రోత్సహించి ఎందరికో ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు.

ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఎస్.వి.వి.రాజేష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంశెట్టి బంగారునాయుడు, రైతు విభాగం అధ్యక్షులు రెడ్డి గురుమూర్తి మాట్లాడారు. పార్టీ నాయకులు బొద్దాన అప్పారావు, కడియాల రామకృష్ణ, జి.వి.రంగారావు, ఎం.ఎల్. ఎన్.ఆజు, పట్నాల పైడిరాజు, కరణం రామారావు, తాట్రాజు కృష్ణ, కనకలకృష్ణ, ఇ.రామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి అభినందనలు



యానాం: ఇన్‌స్పైర్ క్యాష్ అవార్డు గెలుచుకున్న విద్యార్థిని స్కూల్ యాజమాన్యం అభినందించారు. బుధవారం ఉదయం యానాం పబ్లిక్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న బి.పి. లక్ష్యిత ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఇన్‌స్పైర్ క్యాష్ అవార్డు పదివేలు న్యూఢిల్లీలో మినిస్టరీ ఆఫ్ సెన్స్ అండ్ టెక్నాలజీ వారు ప్రధానం చేశారు. యానాం పబ్లిక్ స్కూల్‌కు మంచిపేరు తీసుకు వచ్చినందుకు యానా స్కూల్ చైర్మన్ చింతా వెంకటరామయ్య, పి వి షణ్ముర్తి, డైరెక్టర్స్, ప్రధానో పాధ్యాయులు జి. బాలాజీ సుధాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

# పర్యవరణ పరిరక్షణపై అవగాహన

తాళ్లరేవు: స్వచ్ఛంద సంస్థ స్రవంతి ఆధ్వర్యంలో పర్యవరణ పరిరక్షణ, సముద్ర వ్యర్థాల నిర్మూలన అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు సంస్థ ప్రతినిధులు నాగేశ్వరరావు, శేఖర్ తెలిపారు. స్రవంతి కార్యాలయంలో మాజీ సర్పంచ్ వాసం సెట్టి శ్రీనివాసు సముద్ర వ్యర్థాల నిర్వహణ అనే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాళ్లరేవు, ఐపోలవరం, కాకినాడ రూరల్ మండలాల్లో దాదాపు 11 గ్రామాలలో మూడు నెలలు పాటు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానంగా పర్యవరణ పరిరక్షణ, సముద్ర వ్యర్థాలను ఏ రకంగా నిర్మూలించాలి. అనే అంశంతోపాటు చెత్తను వేయకుండా చేపట్టవలసిన చర్యలపై మత్స్యకార గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఎజిఎస్ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టనున్ననట్లు తెలిపారు.

# జాతీయ రహదారిపై ఘోరమైన రోడ్డు ప్రమాదం



అన్నవరం: తూ.గో.జిల్లా కత్తిపూడి జాతీయ రహదారిపై ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలలోకి వెళ్లితే కిర్లంపూడి నుండి అన్నవరం శ్రీ సత్యదేవుని దర్శనం నిమిత్తము కారులో కిర్లంపూడి గ్రామానికి చెందిన నాయిని.నందిబాబు కుటుంబ సభ్యులతో వస్తుండగా కత్తిపూడి జాతీయ రహదారిపై లారీ ఢీ కొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో నందిబాబు కుమార్తె రాజా స్రవంతితో పాటు కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎటువంటి ప్రణాపాయము జరగలేదు. క్షతగాత్రులను దగ్గరలో ఉన్న ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నవరం పోలీసులు ఎస్సై పార్దసారది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇక మున్సిపాలిటీకి మహర్దశ

## జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్

విజయనగరం: వచ్చే మూడు నెలల్లో పురపాలక సంఘాలలో ఘణనీయమైన మార్పు తీసుకు వచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపిచాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ కోరారు. బుధవారం తన ఛాంబర్లఓ జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం పెద్దచెరువు సుందరీకరణకు అవసరమైన నిధులు మంజూరుకు సి.ఎం. అంగీకరించారని తెలిపారు. ప్రతి పురపాలక సంఘానికి అవసరమైన అభివృద్ధి పనులు వివరాలు, ప్రతిపాదనలు పంపించాలని కోరారు. రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పరిశుభ్రత, పచ్చదనం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మంజూరైన ప్రాజక్టు పనులు, పన్నుల వివరాలు, భవన అనుమతులు, నీటిసరఫర తదితర అంశాలపై ప్రతీ బుధవారం సమీక్ష ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో విజయనగరంమున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, బొబ్బిలి మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, పార్వతీపురం మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమార్, విజయనగరం కమీషనర్ సాలూరు కమీషనర్ ఎం.ఎం.నాయుడు, పార్వతీపురం, బొబ్బిలి కమీషనర్లు హెచ్.శంకరావు, ఎస్.శ్రీనివాసరావుఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# 30న స్టేట్ స్కూల్స్ గేమ్స్ ఛాంపియన్‌షిప్

యానాం: స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 30న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్ తెలిపారు. ఈ నెల 30 బాస్కెట్ బాల్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ పోటీలను ముఖ్యఅతిధి మల్లాడి క్రిష్ణారావు హాజరై ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి డెవలప్‌మెంట్ కమీషనర్ ఎ. అంబరిష్, పుదుచ్చేరి విద్యాశాఖ డైరెక్టర్ పి.టి. రుద్రగౌడ్ హాజరవుతారన్నారు. 30 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలలో పుదుచ్చేరి, కారియకల్, మాహే, యానాం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ఈ పోటీలలో ప్రత్యేక అతిధిలుగా పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, కమీషనర్ జి. గౌరీసరోజ, ఎస్.పి. నితిన్ గోహల్, పుదుచ్చేరి స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం. లెనిన్‌రాజా తదితరులు పాల్గొంటారన్నారు.

# ఘనంగా జర్నలిస్టల వనసమారాధన మహెూత్సవం



రావులపాలెం: కలమే ఆయుధంగా రేయనక పగలనక వార్తా సేకరణే ప్రధాన లక్ష్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా వ్యవహరికస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయులు అభినందనీయులని జెడ్‌పి సిఇఓ విద్యాసాగర్ అన్నారు. బుధవారం కొత్తపేట రోడ్‌లో కాశిరాజుగారి తోటలో ఉసిరి చెట్టు వద్ద నియోజక వర్గ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా ధాత్రి వృక్షం క్రింద తులసీధాత్రీ లక్ష్మినారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఇటువంటి పవిత్రకార్యక్రమానికి హాజరుకావడం తన అధృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. జర్నలిస్టులు, ముఖ్య అతిధులు పలు వినోద కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం ఆత్మీయ వన సమారాధన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిడిఓ పి. జగదాంబ, ఎమ్ఈఓ భమిడిపాటి సాయిరామ్, మండల పరిషత్ సూపరింటెండెంట్ జి. రాజేంద్ర ప్రసాద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు టిఫిన్, కొంత నగదు సమకూర్చిన వృద్ధమిత్ర

విజయనగరం: విజయనగరం ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబులు ఎస్. నాగ ఆదిత్య పరిసరాల్లో ముగ్గురు రిక్షాడ్రైవర్లు, వృద్ధులు రెండు రోజులుగా సరైన తిండిలేక ఆకలితో ఉన్నట్లు తెలుసుకొని, వారికి టిఫిన్ ఇప్పించి ఆకలి తీర్చడమే కాకుండా, వారికి కొంత నగదును ఖర్చుల నిమిత్తం అందించారు. జిల్లా ఎస్పీ జి. పాలరాజు వృద్ధుల రక్షణకు చేపడుతున్న చర్యల పట్ల ఆకర్షితులై, తాము కూడా వృద్ధులకు ఏదో రకంగా సేవలందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా ట్రాఫిక్ హెచ్‌సి ఎస్.ఎన్.ఆదిత్య తెలిపారు.

# జగన్ ముఖ్యమంత్రి కావడమే కార్యకర్త ధ్యేయం

పెద్దాపురం: రాష్ట్రంలో రాజన్న రాజ్యం రావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావడమే కార్యకర్తల ప్రధాన లక్ష్యమని పెద్దాపురం వైఎస్ఆర్ సిపి కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో దొరబాబు మాట్లాడుతూ ఈ నెల 30నకాకినాడ బాఎలాజీ చెరువు ప్రాంతంలో జరుగు వంచనపై ఘర్జన కార్యక్రమానికి నియోజకవర్గంలోగల వైఎస్ఆర్‌సిపి ప్రతి అభిమాని కార్యకర్త తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో గోలి దొరబాబు, దవులూరి సుబ్బారావు, జాన్‌మోజస్, కాపు గంటి కామేశ్వరరావు, నేతల హరి బాబు, జిగిని వీరభద్రరావు, నల్లాల పెద్ద భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ సాధించడానికి సహకరించండి – చినరాజప్ప

పెద్దాపురం: స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించడానికి ప్రజలంతా సహకరించాలని చినరాజప్ప కోరారు. స్థానిక మరిడమ్మ అమ్మవారి కాలక్షేప మండపంలో, కేంద్ర సమాచార, ప్రచార మంత్రిత్వశాఖకు చెందిన ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో కాకినాడవారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్‌పై అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మట్లాడారు. పెద్దాపురం పట్టణాన్ని స్వచ్ఛ పెద్దాపురంగా మార్చడానికి చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది అహర్నిశలు కృషిచేస్తున్నరని మంత్రి అన్నారు. స్వచ్ఛతపై కేంద్ర సమాచార, ప్రచారశాఖ ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ద్వారా ప్రజలకు చైతన్యం కలిగిసహకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో పెద్దాపురానికి 41వ స్థానం లభించి నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపూరి రాజు, బంగారుబాబు, ఆర్డీఓ వసంతరాయుడు, తహశీల్దార్ బాలసుబ్రమణ్యం, వార్డు కౌన్సిలర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం నియోజకవర్గంలో

# జగనన్న రావాలి జగనన్న కావాలి ఇంటింటా ప్రచారం

చోడవరం: మండలంలోని మాచర్ల పాలెంలో వై ఎస్ ఆర్ సి పి చోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ బుధవారంనాడు నవరత్నాలులో భాగంగా జగనన్న రావాలి జగనన్న కావాలి అంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు గ్రామంలోని ప్రజలను ప్రతి ఒక్కరిని పరామర్శిస్తూ నవరత్నాల ప్రాముఖ్య గూర్చి వివరించారు రైతు భరోసా ప్రతి రైతు కుటుంబానికి 50 వేల రూపాయలు ఇస్తామంటున్నారు ఇది మే నెలలో పెట్టుబడి కోసం 12,500 రూపాయలు చొప్పున సంవత్సరానికి నాలుగు దఫాలుగా ఇస్తామంటూ పగటిపూట వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ని ఇస్తామని దీనివల్ల రైతు కుటుంబాలు సస్యశ్యామలంగా వ్యవసాయాన్ని పుష్కలంగా పండించుకోవడానికి వైయస్సార్ పార్టీ రైతుకు ఆసరాగా ఉంటుందని ఎన్నికలు వచ్చే వరకు అక్కాచెల్లెళ్లకు ఉన్న డ్వాక్రా రుణాలను మొత్తం నాలుగు దఫాలుగా లబ్ధిదారుల నేరుగా నగదు జమ చేస్తామని భరోసా ఇచ్చారు వై యస్ ఆర్ చేయూత పథకం ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళలకు రెండు సంవత్సరాల పాటు నాలుగు విడతలుగా 75 వేల రూపాయలు చొప్పున ఉచితంగా ఇస్తామని అన్నారు పించను పథకం లో ప్రస్తుతం ఉన్న 65 నుండి 60 సంవత్సరాలకు తగ్గిస్తామని వృద్ధులకు వితంతువులకు 2000 రూపాయలు చొప్పున వికలాంగులకు మూడు వేల రూపాయలు చొప్పున అందిస్తామన్నారు అమ్మబడి పథకం లో భాగంగా తమ పిల్లలను బడికి పంపించినట్లు అయితే 15000 చేస్తానన్నారు ఈ పథకం ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు అందిస్తామని భరోసా ఇచ్చారు పేదలకి పక్కా ఇల్లు నిర్మిస్తామని ఐదు సంవత్సరాల్లో 25 లక్షల ఇల్లు కట్టిస్తామని ప్రతి ఒక్క పేద కుటుంబం ఆనందంగా ఉండాలని అన్నారు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్యం ఖర్చుల కింద 1000 రూపాయలు దాటితే అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ .కిడ్నీ వ్యాధులకు పెన్షన్ ఇస్తానన్నారు తలసీమియా వ్యాధి లాంటి రోగులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు వన్ జీరో ఎనిమిది వన్ జీరో ఫోర్ వాహనాలను తిరిగి పునరుద్ధరిస్తామని అన్నారు యజ్ఞం పథకం లో భాగంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలుగన్న జలయజ్ఞాన్ని పూర్తి చేస్తామన్నారు పోలవరం ప్రాజెక్టు పెండింగ్లో ఉన్న ప్రాజెక్టన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు పేద విద్యార్థులకు చదువుకయ్యే ఖర్చు ఫీజు రియంబర్స్మెంట్ కింద ప్రతి విద్యార్థికి మరియు మెస్చార్జీలు అందిస్తామని హామీ ఇచ్చారు మద్యం షాపులు ఎక్కడా లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మైలవరం గ్రామ సభ్యులు వై ఎస్ ఆర్ సి పి బూతు కమిటీ నాయకులు ఏడువాక సత్యారావు పుల్లేటి వేకటరావు ఓరుగంటి నెహ్రూ గుమ్మిడి శ్రీనివాసరావు నర్సింగ్ రావు జ్యోతి రమేష్ గుమ్మిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# దోచుకో...దాచుకో...ఇది దేశం నేతల తీరు

## ఎమ్మెల్సీ స్వామి ఆరోపణ



విజయనగరం: ప్రజల, ప్రభుత్వ సొమ్మును దోచుకో...దాచుకో తీరు దేశం పార్టీ నేతలదని ఎమ్మెల్సీ కోలగట్ల వీరబధ్రస్వామి ఆరోపించారు. బుధవారం తన నివాసగృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి.జె.పి, టి.ఆర్ఎస్, లోక్‌సత్తా, వామపక్షాలు ఇలా అందరితో అవసరమైనప్పుడు జతకట్టి తర్వాత వారినే విమర్శించే దిగజారుడు రాజకీయాలను తెలుగుదేశం పార్టీ నాయలకు చేస్తున్నారని అన్నారు. నిన్న విజయనగరం సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ బిజెపి, వైయస్సాఆర్ పార్టీలకు సంబంధం ఉందని చెప్పారని, ఒకప్పుడు కాంగ్రెస్‌ను విమర్శించిన రాహుల్‌గాంధీ కాళ్ళ దగ్గర తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టింది వారేనని ఘాటుగా విమర్శించారు. గంటస్తంబం సాక్షిగా స్మార్ట్ సిటీ చేస్తానన్న ముక్యమంత్రి మరి ఎందుకు చేయలేదని ఆరోపించారు. ఇక జెన్‌టియు, జూనియర్ కాలేజీ, యూనివర్శిటీ సెంటర్ అన్ని మేం తెచ్చాం ఒక్క డిగ్రీ కళాశాల తేలేకపోయారని అన్నారు. మీరుఉ చేసిన సంక్షేమపదకాలు లంచం ఇవ్వనిదే ఎవరీ రావు. అన్నింటా లంచగొండితనమే పెద్దనాయకులే ఇలా ఉంటే ఇక కార్యకర్తల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మీరు ప్రజా సంక్షేమమే పట్టించుకుంటే మరి జగన్‌కు ప్రజలు ఎందుకు హారతి పడతారని ప్రశ్నించారు.ఇక మోసపూరిత హామీలతో ప్రజలను నమించలేదు. చంద్రబాబు ఇక మీ రోజులు చెల్లిపోయాయి. రాబోవు ఎన్నికల్లో ప్రజలు నీకు సమాధానం చెబుతారు. జగన్ కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌ను చూడాలని ఆశపడుతున్నారని అన్నారు.

ముఖ్యమంత్రి సభలో ఇబ్బందులు:

ఎక్కడ పడితే అక్కడ ప్రజలను వెళ్ళనీయకుండా ఇష్టమొచ్చినట్లు రవాణా వ్యవస్థను స్థంబించారు. ఎందరో స్కూల్ పిల్లలు చాలా బాధపడ్డారు. తల్లిదండ్రులు ఆవేదన చెందారు. ఇక ఫ్లెక్సీలు వమా నేత కోసం అప్పుడు పెడితే పీకిపారేశారు. మరి ఇప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయంగా... ఎలా పెట్టారు. అశోక్ లాంటి నేత ఎలా మౌనం వహించారు. సమాధానం చెప్పండి. అన్నారు.

## విజన్ డాక్యుమెంటును రూపొందించడానికి

# తగు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి చేపట్టవలసిన అంశాలపై విజన్ డాక్యుమెంటును రూపొందించడానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వతేదీన కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనున్నదని, జిల్లా అభివృద్ధి అంశాలపై ప్రజంటేషన్ చేయాల్సి ఉందన్నారు. 2019-2024, 2029 విజన్ సాధించడానికి మండలాలు, గ్రామాల వారీగా జిల్లాకు సంబంధించి డ్రాఫ్ట్ యాక్షన్‌ప్లాన్‌ను తయారు చేయాల్సి ఉందన్నారు. రానున్న 5 ఏళ్లకు సరిపడే విధంగా జిల్లా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని, వ్యవసాయం అనుబంధ శాఖలకు సంబంధించి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి హెల్త్ ఇండికేటర్స్, ఎంఎంఆర్, ఐఎంఆర్‌ల రేటు తగ్గే విధంగా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంత మండలాలలో పౌష్టికాహార లోపం, రక్తహీనతలను అధిగమించేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి చిన్నారులకు, బాలింతలకు సరియైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా చూడాలని, విద్యాశాఖకు సంబంధించి అక్షరాస్యత శాతాన్ని పెంపొందించే విధంగా లక్ష్యాలను సాధించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అందేలా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు పెండింగ్ లేకుండా నిర్ధేశించిన లక్ష్యాల మేరకు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను, నిరంతర నీటి సౌకర్యాన్ని కలుగజేయాలన్నారు. పౌర సరఫరాలకు సంబంధించి ఏజెన్సీ ప్రాంత మండలాలలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నిత్యావసరాలు అందేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెసి-2 డా.సిరి, సిపిఓ రామశాస్త్రి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమేంటు బి సి విభాంగం అద్యక్షులు కే ఆర్ పాత్రుడు ఆద్వర్యంలో కి.శే.జ్యోతీరావు పూలే 128వ జయంతి గ్రీన్ పార్కు హోటేల జంక్షన్లో జరిగింది. కార్యక్రమం లో వైసీపీ నాయుకులు మళ్ల విజయ ప్రసాదు, తైనాల విజయ కుమార్, కే కే రాజు, డాక్టరు రమణమూర్తి , నాగిరేడ్డి, పక్కి.దివాకర్, జగన్నాధ రేడ్డి పాల్గోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనుబంద సంఘాల నాయుకులు గరికీన గౌరి , కోండా.రాజీవ గాంధీ శ్యాం కుమారరేడ్డి, కాళిదాసు రేడ్డి , పీలా వెంకట లక్ష్మి, యూవశ్రీ, రాధ, శ్రీదేవి , ధనలత,షరీఫ్, తదితరులు పాల్గోన్నారు .

## మహిళా విద్యకు ఆద్యుడు జ్యోతీరావు పూలే

### గీతం అధ్యక్షుడు శ్రీభరత్



విశాఖ సిటీః దేశంలో మహిళా విద్యకు ఆద్యుడు జ్యోతీరావు పూలే అని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. జ్యోతీ రావు పూలే వర్ధంతి సందర్భంగా గ్రీన్‌పార్క్ హెూటల్ సమీపంలో గల పూలే విగ్రహనికి బుధవారం నివాళులు అర్పించిన అనంతరం ఆయన ప్రసంగించారు. జ్యోతీ రావు పూలే మొదట తన బార్యను ఉపాద్యాయురాలుగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారని శ్రీభరత్ పేర్కొన్నారు. వెనక బడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూనే స్త్రీల సమానత్వానికి విద్య అవసరమని పూలే గుర్తించారని తెలిపారు. స్త్రీ విద్యావంతురాలు అయితే కుటుంబం, సమాజం ప్రగతిని సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కె.ప్రభాకర రావు, స్థానిక నేతలు , బిసి సంఘాల నాయకలు దువ్వారపు రామారావు, పితాని ప్రసాద్ , ఇమంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులుగా గుర్తింపునిస్తాం

### : విజయసాయి రెడ్డి



ప్రకాశం జిల్లా: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి గ్రామీణ వైద్యులుగా తగు గుర్తింపునిస్తామని వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి హామీనిచ్చారు. ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం జిల్లా వైద్య విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులతో ఆత్మీయ సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. నాడు వైఎస్ హయాంలోనే శిక్షణ ఇచ్చి గుర్తింపునివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దాన్ని అమలు చేయకుండా గ్రామీణ వైద్యులకు ద్రోహం చేసిందని విమర్శించారు. ఇతర దేశాల్లో ఆరోగ్యానికి 12 శాతం బడ్జెట్లో కేటాయిస్తుంటే.. టీడీపీ ప్రభుత్వం 4 శాతం మాత్రమే కేటాయిస్తున్నట్లు తెలిపారు.



శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దనుంజయరెడ్డి, జేసీ కేవిఎన్ చక్రధర బాబు తో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై, వంశధార - బహుధా నదుల అనుసంధానం, ఉపాధి హామీ పథకం లో సీసీ రోడ్లు, వాటర్ స్కీమ్స్, నూతనంగా నిర్మిస్తున్న కలెక్టర్ కార్యాలయం పనులు, ఇరిగేషన్, తదితర శాఖల పై రివ్యూ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు

## డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచిన ఎస్‌బీఐ

దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ఖాతాదారుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచింది. ఎంపిక చేసిన మెచ్యూరిటీలపై 5 నుంచి 10 బేసిస్ పాయింట్ల వరకు రేట్లను పెంచింది. బుధవారం నుంచి ఈ పెంపు అమల్లోకి వచ్చినట్లు ఎస్‌బీఐ తెలిపింది. రూ. కోటి వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రస్తుతం ఉన్న 6.7శాతం వడ్డీరేట్లను 6.8శాతానికి పెంచింది. సీనియర్ సిటిజన్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీరేటును 7.2 నుంచి 7.3శాతానికి పెంచింది. సాధారణ పౌరులకు ఇచ్చే వడ్డీరేటు కంటే వయోవృద్ధుల డిపాజిట్లపై 0.50శాతం ఎక్కువ వడ్డీ ఇస్తోంది ఎస్‌బీఐ బ్యాంక్.

ఇటీవలే ప్రయివేటు రంగ బ్యాంకులు ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్ల రేట్లను సవరించాయి. రూ. కోటి వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీరేట్లు పెంచుతున్నట్లు నవంబరు 15న ఐసీఐసీఐ బ్యాంక్ ప్రకటించింది.

డిసెంబరు మొదటివారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐదో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష జరగనుంది. ఈ రేట్లను బ్యాంకులు ప్రామాణికంగా తీసుకుని వడ్డీరేట్లను పెంచుతుంటాయి.

## అన్నం పెట్టిన చేతిని నరికే నైజం చంద్రబాబుది

### ఏపీ బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరుః డిసెంబర్ 1 నుండి 16 వరకు ఏపీలో ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఏపీ బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. కేంద్ర గిరిజన మంత్రి వర్గం కార్యక్రమాన్ని శ్రీకాకుళంలో ప్రారంభిస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్ళకాలంలో ఆంధ్ర రాష్ట్రానికి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిందో ప్రజలకు వివరించనున్నామన్నారు. విభజన చట్టంలో లేని 24 సంస్థలను రాష్ట్రానికి కేంద్రం కేటాయించింది. అన్నం పెట్టిన చేతిని నరికే నైజం చంద్రబాబుదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఎవరో ఒకరి ఇమేజ్‌ని అధికారం కోసం వాడుకుంటారన్నారు. సోనియాను దెయ్యమన్న బాబు ఈ రోజు చట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వంలో ఛీఫ్ సెక్రెటరీలే చంద్రబాబు అవినీతిని గురించి విమర్శిస్తుంటే నరేంద్ర మోడీ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయటం కోసం కంకణం కట్టుకున్నాడని నాలుగేళ్ళ క్రితమే చెప్పానని అన్నారు. ఇది చెప్పినందుకే కన్నా కాంగ్రెస్ కోవర్టు అంటూ నాపై రాష్ట్ర బిజెపి నేతలతో అమిత్ షా కు ఫిర్యాదు చేయించారు. ఈరోజు కాంగ్రెస్ కోవర్టుగా ఎవరు మారారో ప్రజలు అర్థం చేసుకోవాసన్నారు. సుజనా బినామీ కంపెనీలు పెట్టి బ్యాంకులను మోసం చేశాడని పత్రికల్లోనే రాయడం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు.

## ఒలింపిక్స్‌లో స్వర్ణమే నా లక్ష్యం : మేరీకోమ్

దిల్లీ: ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో ఆరో స్వర్ణంతో చరిత్ర సృష్టించారు భారత దిగ్గజ బాక్సర్ మేరీకోమ్. తాజాగా ఆమె ఒలింపిక్స్ స్వర్ణం మీద గురి పెట్టారు. ఆ ప్రతిష్ఠాత్మక పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకోవడమే తన లక్ష్యమని ఆమె బుధవారం వెల్లడించారు. ప్రపంచ టోర్నీ చరిత్రలోనే ఏడు పతకాలు సాధించిన వ్యక్తిగా ఈ 36 ఏళ్ల బాక్సర్ నిలిచారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# ఆహారమే ఆరోగ్యానికి మూలం

- సరుకులు తక్కువగా తూకం వేస్తే సస్పెండ్ చేస్తా
- రాగులు, జొన్నలు కేజీ రూపాయికే అందిస్తున్నాం
- రూ. 12 ల ఉప్పు 12 రోగాలకు ఔషధం
- నేను రైతు బిడ్డను.. వ్యవసాయంలో రాష్ట్రపతి బహుమతి పొందాను
- 300 గోడౌన్ల నిర్మాణం, నాణ్యత లోకంలో రాజీ లేదు
- రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ రామకృష్ణారెడ్డి



కోటవురట్ల: మన ఆరోగ్యానికి ఆహారమే మూలమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ చల్లా రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నక్కపల్లి, కోటవురట్ల మండలాల్లో పౌరసరఫరాల సంస్థ గోదాములను ప్రారంభించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ వినియోగదారులకు వేగంగా సరుకులను అందించేందుకు వీలుగా మండల కేంద్రాలలో గోడౌన్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో కోటి 44 లక్షల 36 వేల రేషన్ కార్డుదారులకు తమ సంస్థ ద్వారా బియ్యం, కందిపప్పు, పంచదార, నూనెలతో పాటు జొన్నలు చోళ్ళు, ఉప్పు మొదలైన 11 రకాల దినుసులు చౌక ధరల దుకాణాల ద్వారా అత్యంత చౌకగా సరఫరా చేస్తున్నామన్నారు. నిరుపేద దేవుళ్లకు నైవేద్యంగా ఆహార దినుసులు అందిస్తున్నామని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో 11 లక్షల 50 వేల 800 తెల్ల రేషన్ కార్డులు అమలులో ఉన్నాయని మరో 15 వేల తెల్ల రేషన్ కార్డులు అందిస్తున్నారని తెలిపారు. తమ సంస్థ వార్షిక బడ్జెట్ రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రైతుల నుండి లేదా బహిరంగ మార్కెట్లో సరుకులు కొని వాటిని అత్యంత చౌక ధరలకు పేదలకు అందజేయడం జరుగుతున్నదని వెల్లడించారు.

తమ సంస్థలో పనిచేస్తున్న హమాలీలు మరణిస్తే దహన ఖర్చులకు రూ 20 వేలు అందిస్తున్నామని చెప్పారు. వారి కూలీ రేట్లు బస్తాకు రూ 15 నుండి రూ. 19 లకు పెంచామని, దసరా పండుగకు బోనస్ గా రూ.ఐదు వేల నుండి రూ 6 వేలకు పెంచామన్నారు.

తాను బాధ్యతలు చేపట్టిన తరువాత హమాలీల రేట్లు పెంచామని, డీలర్లకు అందుబాటులో ఉండే విధంగా గోడౌన్లు నిర్మిస్తున్నామని, పై నుండి కింది వరకు తూకంలో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూస్తున్నామని తెలిపారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు.

పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.500 కోట్లు వెచ్చించి పేద వారందరూ పండుగ చేసుకునేందుకు వారికి సంక్రాంతి కానుక, క్రిస్టమస్ కానుక, రంజాన్ తోఫా లుగా ఐదు రకాల దినుసులు ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. కొంతమందికి రేషన్ కార్డులు ఆధార్ లింకప్ కావడం లేదని వాటిని అధికారులు, డీలర్లు త్వరగా సరిచేసి అందించాలని అన్నారు. రామకృష్ణారెడ్డి గారు చైర్మన్ అయిన తర్వాత ప్రజలలో పౌరసరఫరాల సంస్థ గౌరవాన్ని పెంపొందించారన్నారు.

అంతకుముందు చైర్మన్ రామకృష్ణారెడ్డి గోడౌన్లలోకి వెళ్లి పరిశీలించారు. ఎమ్మెల్యే, విలేకరుల ఎదుట అడుగున ఉన్న బస్తాలను సైతం తీయించి తూకం వేయించి చూపించారు. విలేకరులు సంస్థను గూర్చి ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు.

ఈ కార్యక్రమాలలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె వెంకటేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ పీ. దేవరాజు, డిఎస్ఓ నిర్మలా భాయి, స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి లు కోటవురట్ల స్పెషలాఫీసర్ శ్రీధర్, తాసిల్దార్ లు ఎంపీడీవోలు, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దారు లు, స్థానిక నాయకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com